
# శైలి

— బి. సీతారామ్ (15)


ప్రతి పని చేయడానికీ ఒక తీరు వుంటుంది. ఆవిధంగా మనం ఆ పనిని చేయకపోతే, సరిగ్గా, తొందరగా అది పూర్తికాదు. ప్రతి పనీ మంచి విధాన చేస్తే, చేసే వాని నేర్పరితనం ప్రకటిత మౌతుంది. మాట్లాడుటకు-వ్రాయుటకు కూడా తీరు - తెన్నులున్నాయి. ప్రతి విషయాన్నీ సరియైన పద్ధతిలో వ్యక్తపరచాలి. అట్లు వ్యక్తపరచనిచో అభీష్టసిద్ధి కలుగదు. అందుచేత వ్రాయుటకు మాట్లాడుటకు సరైన పద్ధతులేమిటో తెల్సుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

రాజపుత్రస్థానంలో జరిగిన ఓ సంఘటన. సామంతరాజు మహారాజుతో మాట్లాడుతున్నాడు. ఆ రాజుకొడుకు చాలా దుష్టుడు. అతడు తన తండ్రి అనుచరులను, సేవకులను అసహ్యించుకొనెడివాడు. వారంతా తమ ఆస్తిని తెగ తింటున్నారని తిట్టుతూ బాధ పెట్టుచుండెడివాడు. ఈ రాజు చనిపోయిన తరువాత, ఆ దుష్టబాలకుని చేతికి రాజ్యం వచ్చినట్లయితే, తనని


ఫిలిప్స్ రేడియోలు



1955



116 మోడల్ 4 వాల్వుల డ్రైబ్యాటరీ రేడియో రు. 175/-

★

345 B మోడల్ 5 వాల్వుల డ్రైబ్యాటరీ రేడియో రు. 295/-

కృష్ణాజిల్లాకు ఆథరైజ్డు డీలర్లు -

PHILIPS

మోడరన్ ఆటోస్టోర్సు

కాన్వెంటువీధి విజయవాడ - 1.

సుఖ - శాంతులతో ఉండనీయడని మంత్రి భయపడ్డాడు. తన యీ భయాన్ని రాజుతో చెప్పాలనుకున్నాడు. కాని రాజు ఎదుట వారి చావు విషయం మాట్లాడడ మెలాగు? అంటే అది అసభ్యానికి, అవినయానికి సూచకమౌతుంది. రాజుగారి కోపానికి గురి కావల్సివస్తుంది. అందుచేత బాగుగా ఆలోచించి మంత్రి ఇలా అన్నాడు- "తమ ఆయుస్సు నిండా నూరేళ్లు నిండిన తరువాత, నన్ను యువరాజు సుఖ-శాంతులతో బ్రతుకనీయరని భయంగా వుంది." అతడు తన అభీష్టాన్ని ఎలా వ్యక్తపరిచాడో చూచారా!

ఓ రాజువద్దకు ఓ జ్యోతిష్కుడు వెళ్లాడు. రాజు అతనిని తన భవిష్యజ్జీవితాన్నిగూర్చి కొన్ని ప్రశ్నలడిగారు. ఆ జ్యోతిష్కునికి మాట్లాడేరీతి తెలియదు. అందుచేత యిలా చెప్పాడు- "తమరు అంతిమ దినాలు చాలా కష్టంగా గడపవల్సివస్తుంది. మీరు మానసిక, శారీరక కష్టాలకు గురి అవుతారు పళ్లు వూడిపోతాయి. కళ్ళల్లోని జ్యోతి నశిస్తుంది. మీరు అటూ యిటూ తిరగడానికి అసమర్థులౌతారు. మీ కళ్లతో మీ పుత్ర పౌత్రుల మరణాలు చూడవల్సివస్తుంది." ఇలా ఎన్నో చెప్పుతుండగా రాజు కోపించి అతనిని చెరసాలలో నుంచెను.

కొన్నాళ్ళ తరువాత యింకొక జ్యోతిష్కుడు కోటకు వచ్చాడు. అతడు మాట్లాడుటలో నేర్పరి. అందుచేత అతడు జాగ్రత్తగా మాట్లాడాడు. "మహారాజా! మీరు అన్నివిధాలా సుఖులు. ఈశ్వరునివద్దనుండి తమరు నిండా నూరేళ్లు ఆయుస్సు పొందారు. తమ యిల్లు చుట్టాలు - పక్కాలు, కొడుకులు, కోడళ్ళు, మనుమలతో నిండివుంటుంది. 'తమ కుటుంబములో అందరికంటె మీ ఆయుస్సే హెచ్చు' మొదలుగాగల వెన్నో చెప్పాడు" రాజు అతనికి పారితోషికమిచ్చి సమ్మాన పూర్వకంగా సాగనంపాడు.

ఇదంతా విన్న కోటసేవకునకు అనుమానం వచ్చి, వెళ్ళిపోతున్న జ్యోతిష్కుని ఆపి, మొదటి జ్యోతిష్కుని దుర్గతిని తెల్పి, "మీరు చెప్పిన విషయాన్నే అతడూ చెప్పెనుగదా అతనిని శిక్షించిరేమ"ని ప్రశ్నించెను. అది విని అతడు "నేను చెప్పినవి కూడ ఆ మాటలే. కాని ఆ జ్యోతిష్కుని భవిష్యకథనం సరిగ్గా లేదు. వంద సంవత్సరాలు బ్రతికేవాని పళ్ళు ఎలాగూ వూడతాయ్! కండ్లు ఏలాగూ కన్పించవు. కుటుంబములో అందరికంటె అధిక ఆయుస్సు కల్గినప్పుడు అనే

(64-వ పేజీ చూడండి)

స్కిన్‌డెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

ప్రత్యేక శీర్షికలతో ప్రముఖుల వ్యాసావళితో
అతి త్వరలో వెలువడనున్నది.

జనత
స్వతంత్ర రాజకీయ వారపత్రిక

ప్రముఖ శీర్షికలు
కర్నూలు, హైదరాబాదు, మద్రాసు, న్యూ ఢిల్లీ లేఖలు;
ఆంధ్ర రాష్ట్ర వార్తలు; భారత రాజకీయాలు; ప్రపంచ సమస్యలు వగైరా
క్రౌను 1/2 సైజు; 16 పేజీలు; వెల 2 అణాలు.
సంవత్సరం చందా రు. 6-0-0.
ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములలో, సమర్థులైన ఏజెంట్లు కావాలి.
ఏజెన్సీ షరతులకు, తదితర వివరములకు :
Secretary, M/s. KRISHNA PUBLICATIONS Ltd.,
Grand Trunk Road North, GUNTUR-1.



## ★ శైలి ★

(59-వ పేజీ తరువాయి)

కుల మృత్యువులు పీలాగా చూడవల్సి వస్తుంది. ఇవన్నీ చెప్పవల్సిన అవసరంలేదు." అన్నాడు జ్యోతిష్కుడు. అప్పు డర్థమయింది ఆ సేవకునకు, ఒకే విషయాన్ని, మంచి రీతిగా, చెడ్డరీతిగా కూడా చెప్పవచ్చునని.

ఇప్పుడు ఇంకో క్షేత్రంలోనికి వెళ్దాం. అమెరికాలో పది అంతస్థుల మేడ లుండడమనేది సామాన్య విషయమని మీ అందరికీ తెలుసు కదా? అలాంటి ఓ మేడలో పదో అంతస్థులో నివసిస్తున్నవాడు ఒకడు ఓ రోజు సాయంకాలం తన గది ముందున్న పిట్టగోడ నానుకొని నాడుమై కూర్చున్నాడు. అతడు వార్తాపత్రిక చదవడంలో నిమగ్నుడై వున్నాడు. ఇంతలో ఓ పిచ్చివాడు చేతిలో పిస్తోలుతో అక్కడకు వచ్చాడు. వస్తూనే భయపెడుతూ, 'నీవు యిప్పుడే ఈ నాడుమై నుండి క్రిందికి దూకు. లేదంటే యీ పిస్తోలుతో నీ తల ఎగరవేస్తా' అన్నాడు ఆ ఉన్మాది. అతని ముఖలక్షణాలు చూస్తే కోపం ద్యోతకమవుతుంది. అతడు పేపరు అవతలుంచి పిచ్చివానివైపు చూశాడు. అతని బుర్రలో చక్కని ఆలోచన విద్యుల్లతలా మెరిసింది. క్రిందికి పారిపోదామంటే, పిచ్చివాడు మెట్ల తలుపు కడ్డంగా వున్నాడు. రెండువైపులా మృత్యువు ఆహ్వానిస్తోంది. క్రిందికి గెంతకపోతే పిచ్చివాని పిచ్చితనానికి బలికావల్సి వస్తుంది. గెంతితే మంచినీళ్ళయినా అవుసరం లేదు. అతడు తన ప్రాణాల నెలా రక్షించుకొన్నాడో మీకు తెల్సా? నవ్వుతూ ఆ పిచ్చివానితో యిల్లా అన్నాడు. "నీవు ఎంత చిత్రమైన మాట చెప్పావు! నేను ఇంతకంటె విలక్షణమైన పని చేసి చూపిస్తా. పైనుండి క్రిందికి అందరూ గెంతుతారు. నేను రోడ్డుమీదనుండి పైకి యీ పదో అంతస్తులోకి గెంతుతాను." ఈ మాటలు విన్నాక పిచ్చివాడు నవ్వాడు. కోపానికి బదులు ప్రసన్నత, కుతూహలం అతని ముఖంలో దృగ్గోచరమౌతున్నయ్. 'నేను అలాంటి విపరీత కృత్యాన్ని తప్పకుండా చూస్తాన'ని త్రోవ యిచ్చివేశాడు. వెంటనే మొదటివాడు మెట్లుదిగి రాగానే తలుపు గొళ్లెం


### మంజీస్ 3 జెమ్స్!

(1) How to speak & write correctly .. Rs. 2 0
(2) Model letter & Business Correspondence ... Rs. 1 8
3) Guide to spelling .. Rs. 0 8
పోస్టేజీ అదనం; ఇంగ్లీషు పుస్తకాలు

A. S. మణి & కంపెని (A. P)
14, పాండ్యియ్యర్ వీధి. మద్రాస్ - 1.



### శశికళా ప్రచురణలు

రామచంద్రపురం- (తూ॥ గో॥ జిల్లా)

అడివి బాపిరాజుగారి:
కులపతి ... ... రు. 2 0 0
శశికళ (గేయాలు) ... ,, 1 0 0

ఆర్. భద్రిరాజుగారి:
మంచు తెరలు (నాటికలు) ,, 0 12 0

బుచ్చిబాబుగారి:
నిరంతరత్రయం (కథలు) ,, 1 4 0

రు. 5-0-0 లు M. O పంపినవారికి పై నాలుగు గ్రంథాలు పోస్టు ఖర్చులు భరించి అందజేసాము.





ఓం తత్ సత్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్ మాయిల్ మందు"

చర్మవ్యాధులతో బాధపడువారలకు పునర్జన్మ మిచ్చు అద్భుత సంజీవి.

అన్ని రకాల పొడలు, రణములు, కాళ్లుచేతులు మంటలు, రక్తహీనత, గజ్జి, దురద మొదలగు చర్మ వ్యాధులను పోగొట్టును.

పూర్తి వివరములకు:

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి అండ్ సన్సు,

5/22, మేల్ మాయిల్ పోస్టు (N. A. Dt.)



టి. డి. కాశ్యప్ నిర్మిస్తున్న "ఆన్ బాన్"లో ఉషాకిరణ్, నళినీ జయవంత్.

పట్టి పోలీసులకు వప్పజెప్పాడు.

ఇంకో చిన్న సంఘటన మనవి చేస్తా. ఒక యింటి యజమాని తలుపులు తెరచివుంచి లోన పడక కుర్చీలో పడుకొని ఏదో చదువుకుంటున్నాడు. ఇంతలో ఓ దొంగ ఎలాగో వచ్చి ప్రవేశించాడు. పిస్తోలు చూపిస్తూ "నీ సమస్త వస్తువులు నా వశం చేయ్, లేదంటావా ఈ పిస్తోలుతోనే చంపివేస్తా"నన్నాడు. యింటి యజమాని వెంటనే యిలా అన్నాడు - "ఇంతకంటె పిరికితనం ఏదైనా వుంటుందా? ఒక్క మనిషిమీదికి యిద్దరా కయ్యానికి రావడం?" దొంగకు భయం వేసింది. "నే వక్కడినేగా వచ్చింది? నాతో వచ్చిన యీ రెండోవా డెవడు?" అనుకుంటూ వెనక్కు తిరిగాడు. ఇంతలో యింటి యజమాని వాని నడుము పట్టుకొని, పిస్తోలు లాక్కొని వాణ్ణి బంధించాడు. ఈ విధంగా తన ధనాన్ని, ప్రాణాన్ని రక్షించుకొన్నాడు.

ఇది మనోవిజ్ఞాన క్షేత్రం. దీనితో సాహిత్యశైలికి సంబంధమేమిటని మీరడుగుతారు. సంబంధం వుందో లేదో చెప్పేముందు 'శైలి' అంటే ఏమిటో మనవిచేసుకుంటా. వ్రాసేటప్పుడు-మాట్లాడేటప్పుడు రెండు పనులు జరుగుతాయి. మొదటిది ఆలోచించడం, రెండోది వ్యక్తపరచడమున్నూ. మనస్సునందలి భావాలను సరైన విధాన వ్యక్తపరచడానికే సాహిత్యములో 'శైలి' అంటారు. ఉత్కృష్ట భావాలను ఉపయుక్తమైన రీతిని తెలియపర్చడమే కృతియొక్క కళాపక్షం. అందులోనే కర్త కౌశలం, కృతిసౌందర్యం వుంటాయ్. శైలియే రచయిత పేరు పెట్టిపిలిచిపరిచయం చేస్తుంది. సాహిత్య సౌందర్యం, రచయిత విశిష్టత యీ శైలిమీదనే ఆధారపడివుంటవి.


"ఇంగువ కట్టిన గుడ్డ"


గృహిణులకు, గృహస్థులకు ఎల్. జీ. విజ్ఞప్తి:-

'ఇంగువ కట్టిన గుడ్డ' అను సామెత ప్రతి ఒక తెలుగు గృహమందును ప్రతీతి చెందినది. మేలిరకమైన అసలు ఇంగువ నాణ్యతయొక్క ఘనతయే పై సామెతకు కారణము. ఎల్. జీ. ఆ సామెతను ఋజువుచేయును. గృహిణులు, గృహస్థులు వంటకల రుచికి, ఘుమ ఘుమ వాసనకు, శరీర ఆరోగ్యానికి ఎల్. జీ ఇంగువనే కొనండి.

అసలైన ఎల్. జీ. ఇంగువ మాదిరిగా కృత్రిమ సరుకు బజారులో కొంచెము తక్కువ ధరకు అమ్మబడుచున్నది. ఒకటి లేక రెండు పైసాల అప్పటి లాభము కొరకు, తక్కువ ధర గల నకిలీ సరుకు కొన్నచో, నాణ్యము యొక్క విలువలో ఒకటి లేక రెండణాలు నష్టము తర్వాత కలుగునని మరవకుడు. 60 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గలది, సరసమైన ధర గల ఎల్. జీ ఇంగువనే వాడు అలవాటును వదలకండి.

ఎల్.జీ

ఎల్. జీ. ఇంగువనే
అడిగి మార్కు పేరు,
ప్యాకింగు సరిచూచి,
పుచ్చుకొనండి.



ప్రతిచోటా దొరకును లేక

లాల్ జీ గోధు అండ్ కంపెనీ

సాహుకారుపేట, మద్రాసు-1. :: హెడ్డాఫీసు బొంబాయి